

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శుక్రవారం | 5 సెప్టెంబర్ 2025


# ఆకేపాటి అసెంబ్లీకి వెళ్లి మాట్లాడు..



- అసెంబ్లీకి వెళ్లి మాట్లాడ లేకపోతే రాజీనామా చెయ్,,,
- ప్రజల మీద ప్రేమ ఉంటే అక్కడ పోరాడాలి కానీ ప్రెస్ మీట్ లలో పోరాడితే ఏం లాభం
- ఫేక్ పార్టీ,, ఫేక్ ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరు,,,
- రాజంపేటకు అన్యాయం చేసింది ఎవరో చిన్నపిల్లడిని అడిగినా చెప్తారు,,
- రాజంపేట ప్రజల నోరు కొట్టిన జగన్ మీ నాయకుడు అని మర్చిపోయావా,,,
- రాజంపేట విషయంలో జగన్ తప్పు చేశాడు అని అడిగే దమ్ము మీకుందా
- చంద్రబాబును మాట్లాడే అర్హత ఆకేపాటి కి లేదు

2లో









# ఊరా... అడివా...

◆ అంధకారంలో బావికాడపల్లి,, ◆వెలగని వీధిలైట్లు, పట్టించుకోని అధికారులు

## బయటికి రావాలంటేనే భయం భయం

పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే దేశాల అభివృద్ధి చెందుతాయని మాటలు చెప్పడం తప్ప గ్రామాలలో మాత్రం పొద్దుగుకితే వీధిలైట్లు కూడా వెలిగే పరిస్థితి లేదు. గ్రామ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప వద్దు గోగితే ప్రజలు బయటికి వస్తే ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో అనే పరిస్థితి పుల్లంపేట మండలం బావికాడపల్లిలో చోటు చేసుకుంటున్నాయి. బావికాడపల్లిలో సూర్యుడు అస్తమిస్తే చాలు చిమ్మ చీకటి అలుముకొని గాఢాంధకారంలో భావికాడపల్లి మునిగిపోతుంది. ఆరు దాటితే చాలు బయటికి రావాలంటేనే ప్రజలు భయం భయంగా అడుగులు వేస్తున్నారు. మరి గ్రామాలలో విద్యుత్ వెలుగులు వెలిగిపోతున్నాయంటూ చెబుతున్న అధికారులు మరి





భావికాడ పల్లెలో ఎందుకు విద్యుత్ వెలుగులు వెలిగించలేకపోతున్నారు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చేస్తాం చూస్తాం అంటున్నారు కానీ చేసిన పాపాన పోవడం లేదని, కనీసం విద్యుత్ దీపాలు కూడా వీధుల్లో వెలగకుండా ఉన్న ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే భావికాడపల్లి పురవీధుల్లో విద్యుత్ దీపాలు వెలిగించి గ్రామస్తులు ఆరు దాటిన తర్వాత కూడా ఎటువంటి భయం లేకుండా వీధుల గుండా తమ ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మండుతున్న కూరగాయల ధరలు

## -ఏమి తినాలి ఏమి కొనాలి రైతు బజారును ఏర్పాటు చేయండి




**చిట్వేలి, మేజర్ న్యూస్:** కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి ఏమి తినాలి ఏమి కొనాలి అని కనీసం చిట్వేలి పట్టణంలో నాబార్డ్ నిధులతో రూములు కట్టారు రైతుల కోసం ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పిన వారు ఏమయ్యారని చిట్వేలి లోని పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో ప్రభుత్వ నిధులతో రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నామని నిర్మాణం చేపట్టి పందులు కుక్కలు స్థవురాలుగా రూములు ఉన్నాయి తప్ప ప్రజలకు ఉపయోగపడిందే లేదని పట్టణ ప్రజల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులు అంటే ప్రజల నుండి వచ్చిన సొమ్ము ప్రజలకు ఉపయోగపడాలి తప్ప

మిగతా 2లో



# ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు సేవలందించాలి

**-జిల్లాలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లాలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకులను నింపడంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రధానమంత్రి కుసుం, చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణ, భూగర్భ జలాల పెంపుదల, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రధానమంత్రి కుసుం కార్యక్రమంలో సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలు మరియు ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృత్రిమ మేధస్సు జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలా చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ప్రజల నుండి ఆసుపత్రులలో అందిస్తున్న సేవలపై సేకరించే అభిప్రాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ సమీక్షిస్తూ వీటిని ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## టి. చదివేవాండ్లపల్లిలో ఘనంగా ముందస్తు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు.



**కలికిరి, మేజర్ న్యూస్:** కలికిరి మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, టి. చదివేవాండ్లపల్లిలో గురువారం ముందస్తు "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. అయితే ఈ సంవత్సరం అదే రోజున ఈద్–ఎ–మిలాద్ పండుగ కారణంగా పాఠశాలకు సెలవు ఉండటంతో, పాఠశాల యాజమాన్యం ముందురోజే కార్యక్రమాలను నిర్వహించింది. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయుల మధ్య క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించగా, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ "ఉపాధ్యాయుడు సమాజ నిర్మాత. విద్యార్థుల జీవితాల్లో విలువలు, క్రమశిక్షణ, విజ్ఞానం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మనందరికీ గర్వకారణం. ఉపాధ్యాయుల కృషిని గుర్తించి గౌరవించడం విద్యాసంస్థల ప్రధాన కర్తవ్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హసీన, జానం సుజాత, సబిత, కరుణ, అశోక్ నాయక్, సురేఖ, పి.డి రెడ్డి మోహన్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మండుతున్న కూరగాయల ధరలు

**(మొదటి పేజీ తరువాయి)**నిరుపయోగంగా ఉండడం వలన ఎవరికి నష్టం ఎవరికి లాభం ఈ లెక్కలు ఉన్నత స్థాయి అధికారులకు కనపడటం లేదని కూరగాయల వినియోగదారులు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. కూరగాయలు దుకాణానికి వెళ్లి ఇంత ధర ఎందుకు చెబుతున్నావ్ అని అడిగితే మాది ఏముంది మేము బయట కొనుక్కొని అమ్ముకునేవారం మాకువేసేవారు తగ్గిస్తే మేము తగ్గించి అమ్ముతామని కూరగాయల దుకాణదారులు ప్రజలకు ఇలా చెబుతున్నారు. చిన్న సన్న రైతులు మండల వ్యాప్తంగా కూరగాయలు అక్కడక్కడ పండిస్తున్నారు. వాటిని తీసుకువచ్చి కూరగాయల వ్యాపారస్తులకు ఐదు రూపాయలకు 10 రూపాయలకు ఇస్తే వారు 40 50 అమ్ముకుంటారు. రైతుకు మిగిలేదేందని కూరగాయలు పండించే రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వంలోనైనా నిరుపయోగంగా ఉన్న రూములలో రైతు బజార్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటు ధరలో కూరగాయలు విక్రయించేలా చూడాలని చిట్వేలి ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.

పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలంటే అందులో ముఖ్యమైన కూరగాయలు అవసరం ధరలు ఆకాశాన్ని అంటితే కుటుంబంలోని వృద్ధులకు పిల్లలకు ఏమి వండి పెట్టాలని గృహంలో ఉన్న మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటిపై ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు అందుబాటులో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.



# ఆకేపాటి అసెంబ్లీకి వెళ్లి మాట్లాడు..

**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది అసెంబ్లీ కి వెళ్లి మాట్లాడడానికి అని, అయితే రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి కి అసెంబ్లీ కి వెళ్లి పోరాడలేక ప్రెస్మీట్లో పోరాడుతున్నారని, అంత బాధ్యత లేకుంటే రాజీనామా చెయ్యాలనీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ లో పోరాడు అంటే ప్రెస్ మీట్ లో పోరాడుతున్నారా ఆకేపాటి అంటూ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాజంపేట ప్రజలకు మంచి చేస్తామంటే దొంగ ఏడుపులు ఎందుకని,రాజంపేటకు అన్యాయం చేసినప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించ లేదు అని, దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి రాజంపేట పై పోరాడాలీ కానీ చిల్లర రాజకీయాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాజంపేటకు అన్యాయం చేసిన పార్టీకి రాజీనామా చేసి ప్రజలతో కలిసి జిల్లా కేంద్రం కోసం కృషి చేయాలనీ, రాజంపేట విషయంలో జగన్మోహన్ రెడ్డి తప్పు చేశాడని ఒప్పుకునే దమ్ము మీకుందా అని సవాల్ విసిరారు. చంద్రబాబును ప్రశ్నించే అర్హత ఆకేపాటికి లేదనీ, అసెంబ్లీకి వెళ్ళని ఎమ్మెల్యేకు ప్రజల బాధలు ఎలా తెలుస్తాయనీ, రాజంపేటకు అన్యాయం జరిగినా మీ ఆస్తులు అయితే పెరిగాయిగా అని చురకలు అంటించారు. రాజంపేటకు అన్యాయం చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసనీ, రాజంపేటకు అన్యాయం చేసిన జగన్ రెడ్డిని ఆకేపాడుకు పిలిపించుకొని సంబరాలు చేసుకున్నది ఎవరో అందరూ చూశారని, అన్యాయం చేసిన వాడిని నిలదీయడం చేతకాని వారు మంచి చేస్తామంటే ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా కేంద్రాలపై మంత్రివర్గ కమిటీ పని చేస్తుందనీ, రాజంపేట నియోజకవర్గంలో ప్రాజెక్టులను, కార్యాలయాలను, జిల్లా కేంద్రాలను, మెడికల్ కాలేజ్ను వైసీపీ ప్రభుత్వంలో తరలించకపోతుంటే ఎక్కడ దాక్కున్నారనీ, రాజంపేటకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారనీ,జగన్మోహన్ రెడ్డి జిల్లా కేంద్రాన్ని ఇవ్వలేనప్పుడు తప్పు జరిగిందని మీరెందుకు ప్రశ్నించలేదనీ,మెడికల్ కాలేజీ ను ఎంపీ మిధున్ రెడ్డి మదనపల్లికి తరలించకపోతే మీరు ప్రభుత్వ భూముల కబ్జాలలో బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామి ఆస్తులను కాజేసేందుకు ఉన్న శ్రద్ధ ప్రజలపై ఉంటే జిల్లా కేంద్రం రాజంపేటకి ఎప్పుడో వచ్చేదనీ,తప్పు మీరు చేసి, ప్రజల గొంతు కోసి, ఇప్పుడు నంగనాచి కబుర్లు చెబుతున్నారన్నారు.రాజంపేట జిల్లా కేంద్రం కోసం రాజంపేట టీడీపీ కట్టుబడి ఉంది.తమ అభిప్రాయాలను ఎక్కడా చెప్పాలో అక్కడే చెప్పామని,మీరు భూకబ్జా లు చేసుకోండి,,,మేము రాజంపేట అభివృద్ధి చేసుకుంటామని,ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వెళ్లకుండా ఫేక్ ప్రెస్ మీట్ లు పెడితే ఉపయోగమేమిటనీ,జగన్ రాజంపేటకు చేసిన మోసాన్ని ప్రశ్నించలేని మోసగాళ్లు టిడిపిని ప్రశ్నిస్తారా అని ఆకెపాటి ప్రశ్నించారు.రాజంపేట అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని,మెడికల్ కాలేజీ తీసుకువస్తాం,అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకొస్తాం,జగన్ రాజంపేటకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఒప్పుకుని టిడిపి నీ డిమాండ్ చేయాలనీ,ఇక్కడి ప్రజల గొంతు కోసి మరొక డ్రామా కు తెరలేపారని,వైసీపీ నాయకులపై రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జయమ్మ,శశికళ

## -నేడు కలెక్టర్ మంత్రి చేతుల మీదుగా అవార్డులు





**సంబేపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సంబేపల్లి మండలానికి చెందిన జయమ్మ శశికళలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జయమ్మ అవార్డుకు ఎంపికయ్యారు. సంబేపల్లి మోడల్ స్కూల్ నందు పిజిటి కెమిస్ట్రీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శశికళ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు .ఈ సందర్భంగా ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంవత్సర ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు. సెప్టెంబర్ 5 (శుక్రవారం) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీరు ఇరువురు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతులమీదుగా ఈ అవార్డులు అందుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యను అందించినందుకు వీరి సేవకు ప్రతిఫలంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేశారు . ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని కోరుతూ అవార్డులకు ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య ఎస్ఎంసి చైర్మన్ పవన్ కుమార్ రాజు అభినందించారు.

# నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా గణపతి విగ్రహాలు నిమజ్జనానికి అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు పూజలందుకొని బయలుదేరిన గణనాథులు. ఈనెల 7వ తేదీ గ్రహణం సందర్భంగా ముందుగానే 9వ రోజు నిమజ్జనానికి వెళ్లేందుకు పండితులను ఆశ్రయించి ఈ మేరకే తొమ్మిది రోజులకు ముగింపు ఉండేలా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లలో మునిగితేలారు. భారీ విగ్రహాలలో చిట్వేలి కోదండరామస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడు, సత్యమ్మ వీధి వద్ద ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన గణనాథుడు, గాజుల వీధి వద్ద భారీ వినాయకుడిని ఏర్పాటు చేసిన బ్రాహ్మణ వీధిలో భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ సమీపాన ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడి భారీ విగ్రహం వీటన్నిటిని నిమజ్జన సమయం సమస్యతో ప్రాంతాలలో వారికి కేటాయించిన సమయంలోపు నిమజ్జనం చేసేలా మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులకు రైల్వేకోడూరు సిఐ వెంకటేశ్వర్లు, సూచించారు. లడ్డు వేలం పాట పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డును సొంతం చేసుకునేందుకు వేలంపాటలో పాల్గొని భక్తులు ప్రసాదాన్ని మేళ తాళాలు నడుమ ఇంటికి తీసుకువెళ్లారు. రంగుల వసంతాలు పోసుకుంటూ పటాకులు కాలుస్తూ మేలంతాలాల నడుమ డాక్టర్లపై బయలుదేరిన గణనాథులకు దారి పొడవున హత్తులు ప్రజలు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎల్లమ్మ రాజ చెరువులో నిమజ్జనానికి బారులు తీరిన గణనాథులు నీటిలో చిమ్మ చీకటిలో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ గట్టి ఏర్పాట్లు చెరువు వద్ద చేశారు.

# యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ క్యాబినెట్ ఆమోదం అభినందనీయం

## -రైతు సంఘం నాయకుడు జతిన్



**చిట్వేలి, మేజర్ న్యూస్:** 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమాను క్యాబినెట్లో ఆమోదించి 1.63 కోట్ల కుటుంబాలకు వర్తింప చేసినటువంటి మన కూటమి ప్రభుత్వానికి అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రైతు నాయకుడు మలిశెట్టి జతిన్ అన్నారు. ఇది ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు .ఇది చరిత్రలో నిలిచిపోయేటటువంటి రోజు అని జతిన్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్కికేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక శాఖకు మరియు కేంద్ర ఆరోగ్య శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయిన ప్రజల గుండెల్లో శిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ సోదరులందరికీ మనస్ఫూర్తిగా జతిన్ కృతజ్ఞతలు తెలియజేశారు.







# జలమయం నుండి రైతు భూమినీ కాపాడండి సిఐటియు డిమాండ్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం బొమ్మ వారం కమ్మపల్లి నివాసి తిరుపయ్య నాయుడు అనేరైతు చిట్వేలు మండలం, కోట వెంకట్రాజపురం పొలం, పట్టా భూమిలో 51-4/2,3 మరియు 52/2,3.సర్వే నంబర్లు ఒకటిన్నర ఎకరా లో వ్యవసాయం చేసుకొని జీవిస్తుంటే, వర్షాకాలంలో జలమయమైపోయి, పంటలు పెట్టుకోలేక, పొలం బీడు పెట్టుకోవాల్సి వస్తుందని, రైతుకు న్యాయం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, ఓబులవారిపల్లి మండలం, సిఐటియు మండల కన్వీనర్, నాగిపోగు పెంచలయ్య డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అక్కడ కాంట్రాక్టర్, తమ పొలాలకు మెటల్ రోడ్డు వేసుకున్నారని, 47 సర్వే నెంబర్లు 20 ఎకరాల కుంట కింది భాగం ఉందని, పైప్ లైన్ వేయకుండా రోడ్డు వేయడంతో, నీళ్లన్నీ తమ పొలంలో జలమయమై నిలిచిపోతున్నాయని, రైతు ఆందోళన చెందుతున్నారని గతంలో ఆ దారిన పోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకుపోయిన అధికారుల సమస్య పరిష్కరించలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల నుంచి, భూమి ఖాళీగా ఉంచుకున్నారన్నారు. అక్కడ కుంటను కూడా అగ్రవర్ణాల ఆక్రమించుకున్నారన్నారు. దీనిపైన కూడా విచారించి, తొలగించాలన్నారు, రెవిన్యూ అధికారులు, రోడ్డు వేయించిన పంచాయతీరాజు, అధికారులు, కుంటకు నీళ్లు పోకుండా, ఆటంక పరుస్తున్న, కుంట ఆక్రమణపైన, ఇరిగేషన్ అధికారులు, జోక్యం చేసుకొని, రోడ్డుకి పైప్ లైన్ వేసి నీళ్లు కుంటలోకి మళ్ళించాలని డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా వెలుగు సంస్థ వినాయకుడి నిమజ్జనోత్సవం





## - హాజరైన సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు వెలుగు సంస్థలో గురువారం ఘనంగా గణేశుని నిమర్జనోత్సవ సంబరాలలో వెలుగు చిన్నారులు మరియు వృద్దులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది గణేష్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని వెలుగు సంస్థ ఆవరణంలో గణేశుని ప్రతిమను నిలుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు.ఈ ఏడాది ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడు అందరినీ ఆకట్టుకున్నడన్నారు.9 రోజులపాటు నిత్యపూజలు అందుకున్న గణేశున్ని బాణాసంచా,మేళతాళాల మధ్య అమ్మచెరువుమిట్ట పురవీధుల్లో వెలుగు చిన్నారుల కేరింతల నడుమ ఉరేగించడం జరిగిందన్నారు.రంగుల్లో మునుగుతూ,చిన్నారులు,వృద్దులు మరియు సిబ్బంది నృత్యాల నడుమ కన్నుల పండుగలా గణేశుని నిమర్జనం జరిగింది.అనంతరం వెలుగు చిన్నారులు,వృద్దులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్దులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు సేవలందించాలి

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లాలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకులను నింపడంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రధానమంత్రి కుసుం, చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణ, భూగర్భ జలాల పెంపుదల, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రధానమంత్రి కుసుం కార్యక్రమంలో సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలు మరియు ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృత్రిమ మేధస్సు జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలా చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ప్రజల నుండి ఆసుపత్రులలో అందిస్తున్న సేవలపై సేకరించే అభిప్రాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ సమీక్షిస్తూ వీటిని ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

పాత రాయచోటిలో కొలువు తీరిన గణపతి మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాయచోటి పట్టణం పాత రాయచోటి లో కొలువు తీరిన గణపతి మండపాన్ని గురువారం శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. వినాయకుడి కి ప్రత్యేక పూజలు గావించారు. తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డిని దుస్సాలువతో సత్కరించారు. గణనాధుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం: అన్నదానం మహాదానమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గువ్వల లక్ష్మీదేవి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంను శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభింప చేశారు.

తేనీటి విందులో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి : వైఎస్ఆర్ సిపి కార్యకర్త గువ్వల జగదీశ్ నివాసంలో ఇచ్చినతేనీటి విందును శ్రీకాంత్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



తబ్రేజ్, సీనియర్ నాయకులు అష్రఫ్ అలీఖాన్, అన్నాసలీం,బీసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కొత్తిమీర ప్రసాద్, రాజా గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపాల్ నాయుడు, ట్రేడ్ యూనియన్ అశోక్ ,పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లెఇంతియాజ్,జగన్,సాకేరెడ్డి ఆంజనేయులు, నాగ సుబ్బయ్య, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిలో డ్రైవింగ్ లైసెన్స్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత మరియు సైబర్ క్రైమ్స్ నివారణఅంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటిపట్టణట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్. కుల్లాయప్ప హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి వాహనదారుడికి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా ప్రమాదకరం కూడా అన్నారు. యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాల న్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం అలవాటు చేసుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ ప్రాణాలతో పాటు భవిష్యత్తును కూడా ప్రమాదంలో పడేస్తాయి అని ఆయన హెచ్చరి ంచారు. అలాగే, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం చేయ రాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలను దృశ్యరూపంలో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఆయన తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఫేక్ కాల్స్, ఫిషింగ్ మెసేజ్‌లు, సోషల్ మీడియా మోసాలు, బ్యాంకింగ్ మోసాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. వ్యక్తిగత సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్, ఆధార్, బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దు అన్నారు. అనుమానాస్పద లింకులు, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను వెంటనే నివారించాలి. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ కు ఫిర్యాదు చేయాలి అని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో చట్టపరమైన అవగాహన పెంచి, బాధ్యతాయుత పౌరులుగా సమాజంలో అడుగుపెట్టేలా చేస్తాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం, రోడ్డు భద్రతను కాపాడుకోవడం ప్రతి విద్యార్థి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్. కుల్లాయప్పను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి రెడ్డయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ సాయిలో ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు




**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్‌కళాశాలలోగురువారంనాడు భారత రత్న ,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు నివాళులర్పించి గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అధ్యాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశంలోని వివిధ విద్యాసంస్థలలో విద్యా సేవలు అందించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింప చేశారని ప్రతిఫలంగా రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి విజ్ఞానజ్యోతి వెలిగించే వాడే గురువు అని కావున గురువును సేవించి గౌరవించడం మన సనాతన సంప్రదాయమని వివరించారు. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేర్చువాడు ,జీవ తత్వాన్ని ,జీవన తత్వాన్ని జీవిత తత్వాన్ని తెలియపరిచే వాడే గురువు అని సూచించారు .చదువే తరగని ఆస్తి అని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. నైతిక విలువలు, క్రమశిక్షణ ,అంకితభావం



వంటి అంశాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించి విద్యార్థులకు దిశా నిర్దేశం కల్పించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని వివరించారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క విశిష్టతను గురించి తమ అభిప్రాయాలను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

**రాజంపేట, మేజర్ న్యూస్ :** సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ భావన నీ మర్యాద పూర్వకంగా కలిసి, ఓబులవారి పల్లె మండలం మంగంపేట కాపుపల్లి,హరిజనవాడ అరుంధతివాడ, అగ్రహారం రేషన్ బియ్యం పంపిణీ కొరకు గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట సచివాలయం నుండి కాపు పల్లి, అగ్రహారం, హరిజనవాడ, అరుంధతి వాడలకు సుమారు నాలుగు కిలోమీటర్లు ఉన్నందువలన మరియు అదే గ్రామంలో బియ్యం పంపిణీ చేసేలా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. అంతేకాకుండా మంగంపేటలో డేంజర్ జాన్ ఆర్ అండ్ ఆర్ ఫైవ్‌లో ఉన్నందువలన , కొత్తగా రావాల్సిన నష్టపరిహారాలను , పెండింగ్



పరిహారాలను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, కౌలూరి రఘురాంరెడ్డి, కౌలూరి చిన్నికృష్ణారెడ్డి, మడగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ నేతృత్వంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో 13వ గురువారం సందర్భంగా నార్జాల బుజ్జి కుటుంబసభ్యుల సహకారంతో అన్నదానం ఏర్పాటు కార్యక్రమం చేసారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు ప్రారంభించారు. స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి వద్ద బత్యాల భవన్ ద్వారా నార్జాల బుజ్జి వారి కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనాముందుకువస్తేవారిపేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. అమ్మవారు అనుగ్రహిస్తే నిత్య అన్నదానం చేయాలనే తన ఆకాంక్షను బత్యాల చంగల్ రాయలు ఈ సందర్భంగా వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులుపాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతిబింబం మహమ్మద్ ప్రవక్త జీవితం

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** త్యాగనిరతికి ప్రతిబింబం మహమ్మద్ ప్రవక్త జీవితమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహకకార్యదర్శి,టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ అత్యంత పవిత్రమైన రోజన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితంమానవజాతికిఆదర్శమన్నారు. సామరస్యం, సోదరభావం ,ఇతరుల పట్ల ప్రేమ ప్రవక్త చూపిన మార్గాలని, ఆ మార్గాలలో ప్రజలందరూ నడవాలన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ప్రజల్లో సోదర భావం, సహనం, కరుణ, ఐక్యత లను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎరువుల దుకాణాలపై తనిఖీలు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** : వైయస్సార్ జిల్లా ఒంటిమిట్టలో గురువారం ఎరువుల దుకాణాలపై డిప్యూటీ విజిలెన్సు అధికారి శ్రీమతి గీతావాణి , ఒంటిమిట్ట మండల అగ్రికల్చర్ అధికారి మంజులా రాణి, ఒంటిమిట్ట సర్కిల్ఇన్‌స్పెక్టర్‌టి. బాబుఒకేసారిసయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఒంటిమిట్టలోనిఎరువులదుకాణాలలోఎలాంటి అవకతవకలు జరగలేదని, ప్రభుత్వంనిర్ణయించినధరలకే యూరియా అమ్మకాలు జరుగుతున్నాయని, ఎక్కడైనా అధిక ధరలకు యూరియా అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనేచట్టపరమైనచర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.



# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : క్రమశిక్షణ నైతిక విలువలతోకూడినవిద్యార్థులనుతయారుచేసి నవ సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా సెలవు దినం కావడంతో విద్యార్థుల అభ్యర్థన మేరకు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల చిట్వేలి నందు ముందస్తు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవమును విద్యార్థులు అందరూ కలిసిఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, వెల్లడించారు. గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక మంచి ఉపాధ్యాయులుగా మాత్రమే కాకుండా గొప్ప తత్వవేత్త రాజకీయవేత్త సేవ గుణం కలిగినటు వంటి మహెూన్నత వ్యక్తిని ఆయన తెలిపారు. అటువంటి మహనీయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భావితర



పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఉపాధ్యాయుని లు సుభాష్ చంద్రబోస్,, తిరుమల విశ్వనాథం ,నవీన్ కుమార్, రాజశేఖర్, పురుషోత్తం చంద్ర, గీతా రాణి, భాస్కర్ రెడ్డి, సోఫియా, విజయలక్ష్మి, సుహాసిని,చిట్టిబాబు,రఫీ,విశ్రాంత ఉపాధ్యా యులు రంగారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యపై ఎక్కువ మక్కువ పెంచాకోవాలి



పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు పసుపులేటి శంకర్

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక విద్య పట్ల ఎక్కువ మక్కువ పెంచుకోవాలని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. కడప నగర శివారులోని స్వతంత్ర ప్రతిపత్తి హెూదాకల శ్రీశ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శంకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచ మార్కెట్ పోటీలో రాణించాలంటేవిద్యార్థులుఅంకితభావమే కాక సంకల్పబలముతో చదవాలన్నారు.సామాన్య శాస్త్ర ములో సర్‌సివి రామన్ తర్వాత ఏ భారతీయుడు నోబెల్ బహుమతి పొందలేదన్నారు. భారత ప్రభుత్వం ఇటీవల ప్రయో గించి విజయము సాధించిన చంద్రయాన్ మిషన్‌లో కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరంకు చెందిన శాస్త్రవేత్త పాల్గొనడంగర్వకారణమన్నారు. అధ్యా పకులు ఆచార్యులు కూడా విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెంపు కోసం తపిస్తేనే కళాశాలల ఉనికిని కాపాడు కోగలవన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపుకు విద్యార్థుల భవిష్యత్ కొరకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందన్నారు, కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణ తో పాటు మంచి విద్యను అందిస్తామన్నారు, కార్యక్రమం లో కళాశాల హెచ్ ఓ డి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివర కళాశాలయాజమాన్యముడాక్టర్‌శంకర్ ను ఘనంగా సన్మానించింది. జ్యోతి ప్రజ్వాలనతో మొదలైన కార్యక్రమము జాతీయగీతముతో ముగిసింది.

# సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరుకండి



– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి ఆహ్వానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : పట్టణంలో నేడు అనగా (శుక్రవారం) సితార షాపింగ్ మాల్ సినీ నటి అనసూయ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని ఏబిసి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పన్నపల్లి భాస్కరాచారికి గురువారం శివకుమార్ (శివ జ్యువెలరీస్ అండ్ బ్రదర్స్),పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో అద్భుత సౌకర్యాలు,అధునాతన వస్త్రాలతో సితార షాపింగ్ మాల్ రూపంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు.ప్రముఖసినీతార అనసూయ చేతుల మీదుగా షాపింగ్ మాల్ ప్రారంభం కానుందని,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో పాటు రాజకీయ,వ్యాపార ప్రముఖులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. కావున ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని భాస్కరాచారిని వారు ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ఉంచి వారి మన్ననలు అందుకోవాలని, వ్యాపార పరంగా అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. మాల్ ప్రారంభోత్సవానికి తప్పక హాజరవుతానని ఆయన వెల్లడించారు.

# గురువులే సమాజ మార్గదర్శులు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** :

తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిక్సూచి చూపిస్తారు. వారే శిష్యుల భవిష్యత్తుకు బీజం వేయగల మహాశక్తులని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దేశానికి గర్వకారణమైన తాత్వికవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించడం ఈ దేశ సంస్కృతి, విలువల పట్ల గల గౌరవానికి నిలువెత్తు నిదర్శన మన్నారు.



గురువు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు. జీవితం ఎలా గడపాలో, ఆత్మ విశ్వాసం ఎలా పెంచుకోవాలో నేర్పించే మార్గదర్శి. గురువు లేకుండా విద్య లేదు. విద్య లేకుండా వికాసం లేదన్నారు. గురువు లేని సమాజం, వీధుల్లేనినగరం లాంటిదేనని పేర్కొన్నారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో డాక్టర్ రాధాకృష్ణన్ పాత్ర అమోఘమని కొనియాడారు. తాత్వికత, జ్ఞానవేదికపై ఆయన వేసిన బాటే నేటి భారత విద్యా వ్యవస్థకు ప్రేరణమని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ అమలు చేసిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, నాడు–నేడు వంటి ప్రతిష్టాత్మక పథకాల విజయవంతం కావడానికి ఉపాధ్యాయుల సహకారం ఎనలేనిదిగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతుండడంలో ఉపాధ్యాయుల అంకితభావం,కృషి ఆమోఘమన్నారు. విద్యార్థులు రేపటి పౌరులని,వారి జీవితాలను తీర్చిదిద్దే శిల్పులు గురువులే. ప్రతి విద్యార్థి హృదయంలో చిరకాలం నిలిచే మహనీయులే మన ఉపాధ్యా యులని, అటువంటి వారిని గౌరవించడమే మన సంస్కృతి అని అన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ, దేశ విద్యా వ్యవస్థను ధైర్యంగా నడిపిస్తున్న ఉపాధ్యాయ సముదాయానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్‌లోనే..

ఎంపీడీవో హరి నారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని బురకాయల కోట పంచాయతీలో గురువారం మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రియల్‌టైమ్ గవరెన్స్ సొసైటీ(ఆర్టీజీఎస్).. మనమిత్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్‌లోనే అందిస్తోంది. ఆండ్రాయిడ్ ఫోన్‌లో 9552300009కు మెసేజ్ చేస్తే చాలు. ఇలా ఇప్పటికే దాదాపు 350 ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. కానీ వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో పూర్తి అవగాహన లేకపోవడంతో దీనిని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని అన్నారు. మధ్యవర్తులు, లంచాలు లేని వ్యవస్థను అమలు చేస్తున్నందున ఈ సేవల విధానంపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని ఆర్‌టీజీఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటింటికీ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఇకపై ప్రజలు కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందేలా అలవాటు చేయాలని ఆర్టీజీఎస్ భావిస్తోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలం,దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా విద్యార్థులు,ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు వివిధ గ్రీటింగ్ కార్డ్స్,బహుమతులతో, ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయుల గొప్పతనం గురించి సంభాషించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయలు రమణమాట్లాడుతూ సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని,ఈ రోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం అని,ఆయన గొప్ప పండితుడు, ఉపాధ్యాయుడు, తత్వవేత్త మరియు భారత దేశరెండవరాష్ట్రపతిఅని,విద్యకు, ఉపాధ్యాయ వృత్తికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ జరుపుకుంటారు అని,ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు అని,విద్యార్థులను జ్ఞానం, శిక్షణ, విలువలు కలిగిన వారిగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల త్యాగం, కృషి వల్లే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు.

# శ్రీ ప్రత్యూష హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాలు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : పుల్లంపేట శ్రీ ప్రత్యూష హైస్కూల్ నందు ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి ఆలరించారు. మేనేజ్మెంట్ ఉపాధ్యాయులను దృశ్యాలువాతో ఘనంగా సన్మానించి వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ వేడుకలలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణ ను స్మరించుకుంటూ ఆయన సేవలను ప్రిన్సిపాల్ రాజశేఖర్ కొనియాడారు. పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నరసింహులు, రవీంద్రబాబు, రాధ ఉపాధ్యాయులు సురేష్, రహిమాన్, గంగ, బాబి, నాగలక్ష్మి, కృష్ణ, సరళమ్మ, రజిని, ప్రసన్న, మౌనిక, దివ్య, జ్యోతి మొదలగు వారు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది : ఏవో స్రవంతి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని రైతు సాగుకు అవసరమైన యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో వారం రోజులులో పూర్తి స్థాయిలో అందు బాటులోకివస్తుందనిఅన్నారు. ఈవిషయంరైతులు గమనించాలని అన్నారు. రైతులకోసం యూరియా రైతు భరోసా కేంద్రాలకు 70%, ప్రైవేటు షాపులకు 30% రాయితీతో ఇస్తున్నామని తెలిపారు. రైతులకు సబ్సిడీపై అందించే యూరియాను ప్రైవేట్ షాపులలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులకు అందజేయాలన్నారు. ఇతర అవసరాలకు వినియోగించినా, కొరత ఉందని పుకార్లు పుట్టించినా, అక్రమంగా నిల్వ ఉంచినా, అధిక ధరలకు విక్రయించినా సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఏవోస్రవంతిరైతులకుప్రభుత్వంఅందించేసబ్సిడీ ధరలకే యూరియా బస్తాలను పంపిణీచేశారు. కార్యక్రమంలోఫర్టిలైజర్స్‌యజమానులు రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

### రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకుంటున్న గురువర్యులకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులుసుగవాసిప్రసాద్‌బాబుశుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారంగురు పూజోత్సవం పురస్కరించుకొని గురువులకు అభినందనలతో శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంత వాసులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకోనున్నఉపాధ్యాయులకుఆయన పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుసులూరు శంకరయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గం నాగవరం గ్రామనివాసి కుసులూరు నాగేంద్ర చిన్నాన్న కుసులూరు శంకరయ్య మృతి చెందగా గురువారం వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని స్థానిక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చౌక దుకాణంలను తనిఖీలు చేసిన సబ్ కలెక్టర్



**నందలూరు మేజర్‌న్యూస్:** రాజంపేట సబ్ కలెక్టర్ భావన నందలూరులోని పలు ప్రభుత్వ కార్యాలయాలను, చౌక దుకాణం లను తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా ఆరవపల్లి , నాగిరెడ్డి పల్లి లోని చౌక దుకాణం లను తనిఖీలు చేశారు. అరవపల్లి రైల్వే గేటు వద్ద ఉన్న చౌక దుకాణం వద్ద ఉన్న ప్రజలతో సరుకుల సరఫరా సకాలం లో జరుగుతుందా అని అడిగి తెలుసు కున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15 వ తేదీ తప్పని సరిగా సరుకుల పంపిణీ చేయాలని చౌక దుకాణం దారులకు సూచించారు. తూకంలో తేడా లేకుండా చుకోవాలని తెలిపారు. చౌక దుకాణం వద్ద వాహనాల వెళ్లే దారికి అడ్డుగా ఉండడం గమనించిన సబ్ కలెక్టర్ సంబంధించిన అధికారి రవిని పిలిచి ఇలా ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడం మీరు గమనించ లేదా..? అని ప్రశ్నించారు. భారీ వాహనాలులో సరుకు వచ్చి నప్పుడు పూర్తిగా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది అని దీనిని మీరు పూర్తిగా పరిశీలన చేసి వేరే చోటకు మార్చడమా లేక సరుకు రవాణా చిన్న వాహనాల్లో తెచ్చుకోవడమా అనే దానిపై జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. అనంతరం మండల తహసిల్దార్ అమరేశ్వరితో కలసి వ్యవసాయ గోడౌన్ ను తనిఖీ చేశారు. వ్యవసాయ అధికారి మల్లికార్జున తో గోడౌన్ లోడ్ ఉన్నయూరియానిల్వలను అడిగి తెలుసు కున్నారు. పంచాయతీ ఉన్న ఆర్‌బికె వారీగా సరుకులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కార్యాలయం లోనిరికార్డులను పరిశీలించి వాటిని సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రవి కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చైతన్య సంస్థలో వైభవంగా రాబియా అంజుమ్ జన్మదిన వేడుకలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సేవా కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషిస్తున్న హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అబూబకర్ సిద్దిక్ గారల పట్టి రాబియా అంజుమ్ పుట్టినరోజును పురస్కరిం చుకుని చైతన్య సర్వీస్ సొసైటీలోపిల్లలకు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మరియు సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి రాబియా అంజుంకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబియా అం జుమ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపు కోవాలని తన తండ్రి కీర్తింపస్థాయిలో ఆమె ఎదుగుదల ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని హెల్పింగ్ మైండ్స్ వ్యవ స్థాపక అధ్యక్షులు అబూబకర్ సిద్దిక్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. తన కుమార్తెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి అబూబకర్ సిద్దిక్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. భవి ష్యత్తులోనూ అందరి ఆదరాబిమానాలు తన కుమార్తె పై ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

# 12 అడుగుల అమ్మవారి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన పూజా కార్యక్రమాలు




**వాల్మీకిపురం మేజర్‌న్యూస్** : వాల్మీకిపురం మండలం గండబోయినపల్లిగ్రామం కోటలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మతల్లి సన్నిధానం లో 12 అడుగుల ఎత్తుగల అమ్మవారి విగ్రహ నిర్మాణ శంకుస్థాపనపూజా కార్యక్రమాలుభాద్రపద మాసం ద్వాదశి గురువారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు అమ్మవార్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సద్దలచక్రపాణికుటుంబ సభ్యులచే ఆలయకమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పూజాకార్యక్రమాలు కొబ్బరికాయ కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించిశిల్పులచేనిర్మాణ శంకుస్థాపన పూజకార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శిసద్దలచక్రపాణి మాట్లాడుతూ అమ్మవారి నిలువెత్తు 12 అడుగుల విగ్రహ నిర్మాణ బాధ్యతలుమా కుటుంబానికి ఆలోచన కల్పించినందుకు శ్రీ సత్తెమ్మ తల్లికి జన్మతః రుణ పడి ఉంటామని ఈ అవకాశం మా కుటుంబానికి రావడం పూర్వజన్మ సుకృతం అని అమ్మవారికి సేవ చేసే భాగ్యంకల్పించడం మా జన్మ ధన్యం అన్నారు. ఆలయకమిటీఅధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో అమ్మ వారి నిలువెత్తు విగ్రహ నిర్మాణ ఆలోచన కలగడమే చక్రపాణి కుటుంబ సభ్యులకు అమ్మవారిఇచ్చినశక్తి సామర్థ్యాలుగా భావిస్తున్నామని ఆలయ రాజ గోపుర నిర్మాణం అందరికీ నచ్చే మెచ్చే చరిత్రలో నిలిచిపోయేవిధంగాఆలయరూపరేఖలు నిర్మాణశైలి ఉంటుందనిఅన్నారు కోశాధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రాజగోపుర నిర్మాణానికి దాతల సహకారం అవసరమని. సుందరమైన ఆలయంగా రూపురేఖలు రూపొందించుకుంటుందని. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల గురించి ఏర్పాట్లు గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఆలయ కమిటీ కోశాధికారి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి అమర్నాథ్ రెడ్డి, రమేష్, సర్పంచ్ గుర్రప్ప సత్యనారాయణ రెడ్డి హరి,ఓబుల్ రెడ్డి గ్రామస్తులు శేఖర్ జయరామిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆలయ అర్చకులు ఉత్తన్న స్వామి శిల్పులుమణివన్నణ్,శంకర్‌తదితరులు పాల్గొన్నారు



# రైతులకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎరువులు, యూరియా కరువయ్యాయని రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు రైతులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను,పురుగుల మందులను సకాలంలో అందించి రైతు అభివృద్ధికి,సంక్షేమానికి పూర్తిగా తోడ్పడిందని, కానీ ప్రస్తుత చంద్రబాబు కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను పూర్తిగా నిర్వీర్యం చేసింద న్నారు. జగనన్న ప్రభుత్వంలో సకాలంలో రైతులకు రైతు భరోసా అందించే వారిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాదికి ఎగనామం పెట్టారన్నారు. రెండో ఏడాదిలో మొక్కుబడిగా ఐదు వేలు ఇచ్చి తూతూ మంత్రంగా ముగించా రన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యం రైతులు పాలిట శాపంగా మారిందన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో సుమారు 15 వేల ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారని గిట్టుబాటు ధర లేక బొప్పాయి రైతుల ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. క్రాఫ్ ఇన్సూరెన్స్‌కి సంబ ంధించి కానీ, వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని రైతులుకి అందించలేక పోవడం కానీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పిం చలేక



పోవడం తదితర స్థానిక రైతాంగ సమస్యలను రైతులు, రైతు సంఘాలతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ర్యాలీతో వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలోవైఎస్ ఆర్సిపి నాయకులు టంగుటూరి కృష్ణారెడ్డి సుబ్బరామరాజు శివారెడ్డి, వెంకట్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ప్రసాద్ రెడ్డి బండారు మల్లికార్జున వెంకటయ్య దాడిశెట్టి సిద్ధా చెంగల్ రెడ్డి డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని పంచే చక్కని వేదికలు అక్షరధాత్రి సెంటర్లు

– నిరుపేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు – విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న స్వాతి చక్రపాణి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం నందు నిస్వార్థ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ఫిబ్రవరి 15, 2019న ధాత్రి స్వచ్ఛంద సంస్థను డాక్టర్ స్వాతి చక్రపాణి ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.అందులో ప్రధానమైంది అక్షరధాత్రి సెంటర్లు.పట్టణంలోని నిరుపేద మరియు పేద కుటుంబాల్లోని పిల్లలను ఉచితంగా సాయంత్రం బడులను నిర్వహిస్తూ వారికి ఆట – పాటల ద్వారా సులువుగా అర్థమయ్యేలా బోధిస్తూ మరియు సులువైన విధానాల ద్వారా పిల్లలకు జ్ఞాపకశక్తిచే దిశలో పాఠ్యాంశాలను బోధిస్తూ విలువలతో కూడిన విద్యను అందించడమే ఈ అక్షరధాత్రి ముఖ్య ఉద్దేశ్యం.ఇందులో ఎంతో మంది పేదవాళ్లు ఖర్చుపెట్టి టూషన్లకి,ట్యుటోరియల్స్ కి వెళ్లలేని విద్యార్థిని,విద్యార్థులు సులువుగా ఉచితంగా ఇక్కడ చదువుకోవచ్చునన్నారు.ఆ చదువు కూడా పిల్లలకు అర్థమయ్యే సరళ భాషలో నేర్పిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ పైన పట్టుసాధించే విధంగా ప్రాక్టికల్ పద్ధతుల ద్వారా పిల్లలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ ప్రతి రోజు సాయంత్రం రెండు గంటలపాటు విద్యని అందిస్తూ స్కూల్ నుంచి ఇచ్చినటువంటి హోంవర్క్ ని పిల్లలకు కంప్లీట్ చేసి ఇంటికి పంపిస్తారు.దీని ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు ఇచ్చిన హోంవర్క్ పెండింగ్ పడకుండా కంప్లీట్ చేస్తున్నారు.పాఠశాలలలో అర్థం కానివి తిరిగి ఆప్యాయంగా పలకరించే టీచర్స్ ద్వారా నేర్చుకుంటూ,ఆంగ్ల పరిభాష మీద పట్టుని సాధిస్తున్నారు.మోడల్స్ సంతను ఏర్పాటు చేసి కేజీలు,తూనికలు, లీటర్స్ ఎలా కొలవాలనే అంశాలను ప్రయోగాత్మకంగా పిల్లల చేత ఈ సంతలను ఏర్పాటు చేయటం అక్షరధాత్రి నైట్ స్కూల్స్ యొక్క ప్రత్యేకత అంటున్నారు ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి. పిల్లలకి ప్రతి శనివారం ఆటవిడుపు కార్యక్రమాలని ఏర్పాటు చేయడం వలన పిల్లలకి ఆహ్లాదంగా ఉంటుందని,చదువునిఒత్తిడిగా తీసుకునే పిల్లలు సైతం అక్షరధాత్రి విద్యా బోధనల ద్వారా చాలా సులువుగా నేర్చుకొని సంతోషంగా పాఠశాలలకు వెళ్తున్నారని పిల్లల తల్లిదండ్రులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.దినసరి కూలీలు,చేనేత రంగంపై ఆధారపడిన కుటుంబీకుల పిల్లలు కూలి పనులకు వెళ్లి తాము తిరిగి వచ్చేంతవరకు సురక్షితంగా ఈ అక్షరధాత్రి సాయంకాలపు బడులను పిల్లలు సురక్షితంగా ఉంటున్నారని,ఈ అక్షరధాత్రి నిర్వహిస్తున్న ధాత్రి ఫౌండేషన్ నిర్వహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారు. చదువుతోపాటు సంరక్షణ,సాయంకాలం పిల్లలకి పోషకాహారం సైతం అందజేస్తున్నారు.కావున పిల్లలు మరింత సంతోషంగా ఈ సాయంకాలపు బడులకి వస్తూ ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుంటూ,పెద్దవారిని గౌరవిస్తూ,దేశభక్తిని పెంపొందించుకుంటూ రాబోయే తరానికి మంచి భావి భారత పౌరులుగా మార్చాలని గొప్ప సంకల్పంతో ఈ అక్షరధాత్రి సాయంత్రం బడులు కొనసాగుతున్నాయి.పిల్లలకి బుక్స్,పెన్స్,పెన్సిల్స్,ఎగ్జామ్ పాడ్స్, జామెంట్రీ బాక్స్,మొదలగు విద్యాసామాగ్రిణి మరియు స్వెటర్స్,షూస్,ధాత్రి ఫౌండేషన్ ద్వారా అప్పుడప్పుడు





పిల్లలకి అందిస్తున్నామని,దాతలు సహకారం అందిస్తే ఈ సేవలను మరింత విస్తృతం చేయాలని ఉందని ధాత్రి ఫౌండేషన్ సభ్యులు తెలియచేశారు.ఈ సందర్భంగా స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ధాత్రి పౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు,అల్లికలపై శిక్షణనిస్తూ వారి ఆర్థిక స్వాలంబనికు బాటలు వేస్తున్నామన్నారు.అదేవిధంగా కరోనా సమయంలో వందలాది కుటుంబాలకు నిత్యావసరాలు అందజేసి బాసటగా నిలిచామన్నారు.ఇటీవల కాలంలోఆనంద నిలయం పేరిట వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు అలసిన వృద్ధ జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నామన్నారు.దాతల సహకారంతో ధాత్రి పౌండేషన్ సేవలను ముందుకు తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు.

## మహిళా పథకాలపై ప్రజలకు అవగాహన

– హాజరైన సిడిపిఓ నాగవేణి వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సంకల్ప కార్యక్రమంలో భాగంగా 10 రోజులపాటు సెప్టెంబర్ 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ నాగవేణి పేర్కొన్నారు.లింగ సమానత్వం, పునరుత్పత్తి ఆరోగ్యం,కిషోర బాలికల ఆరోగ్యం,చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు బాలవివాహాలు వంటి అంశాలపైన కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు.ఇందులో భాగంగా గురువారం మదనపల్లి అర్బన్ విజయనగర్ కాలనీ బసినికొండ-2 అంగన్వాడి కేంద్రం నందు లింగ సమానత్వం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సమాజంలోస్త్రీలు,పురుషులకు సమాన హక్కులు ఉన్నా యన్నారు. మహిళలు, పురుషులనే వ్యత్యాసం చూపరాదన్నారు.ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్లు శ్వేత,కళావతి,అంగన్వాడికార్యకర్తలు,సహాయకురాలు ప్రజలు హాజరయ్యారు.

## బి.కొత్తకోటలో వీధికుక్కల వీరంగం

– ఒకేరోజు 25 మందిని కాటేసిన కుక్కలు

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో కుక్కకాటు బాధితులు రోజురోజుకీ పెరుగుతున్నారు. గురువారం ఒక్కరోజే 25 మందికిపైగా కుక్కకాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారు.పట్టణప్రజలభద్రతను మున్సిపల్ అధికారులు గాలికి వదిలేస్తున్నారని విమర్శలువెల్లవెత్తుతున్నాయి.ఇదేవిషయంపైగతకొన్ని రోజులగా నగర పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా, వార్తాపత్రికల్లో కథనాలు వెలువడినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఇటీవల కాలంలో అనేక మంది కుక్కకాటుకుగురైన ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్య మేమిటని ప్రశ్నిస్తున్నపట్టణప్రజలుఇకమీదటఎవరైనా కుక్కకాటుకు గురైతే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు వీధికుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.





## బేటి బచావో బేటి పడావో



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం గురువారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ ఆడపిల్లల్ని బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకురావాలని అదేవిధంగా సమాజంలో వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి బాలికల్లో వచ్చే మార్పుల గురించి ఆహారపు అలవాట్ల గురించి పౌష్టికాహారం , అనీమియాగురించి క్షుణ్ణంగా తెలియజేశారుసిహెచ్ఓ మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ మినరల్స్ ఫైబర్ విటమిన్స్ ఉన్న ఫుడ్ ను తీసుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలనితెలిపారుముఖ్యంగాఆడపిల్లలను కాపాడదాం ఆడపిల్లల్ని చదివిద్దాం అనేనినాదంతోఈప్రోగ్రాం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి అంగన్వాడి సూపర్వైజర్లు ఉమా . అక్కయ్యమ్మ . స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే


రైతులు పరిస్థితి మరింత దయనీయం – విమర్శలు గుప్పించిన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్నివర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని,ముఖ్యంగా రైతాంగం పరిస్థితి మరింత దయనీయంగా మారిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు.గురువారం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలాను ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా అందించలేని స్థితిలో ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతాంగానికి సరైన మద్దతు లేకపోవడంతో ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మామిడి,టమోటా,అల్లనేరేడు రైతాంగం గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టడులు సైతం అందక తీవ్ర నష్టానికి గురయ్యారని వివరించారు. ఎన్నికలకు ముందు అధికారమే పరమావధిగా ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని ఆరోపించారు.మదనపల్లె నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర సమయంలో చంద్రబాబునాయుడు ప్రచారంలో మదనపల్లె జిల్లా,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయిన కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.టమోటో రైతాంగాన్ని ఆదుకుంటామని,పల్ప్ పరిశ్రమ,ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ ఎప్పుడూ నేరవేరుస్తారని ప్రశ్నించారు.ఇప్పటికీ 14 నెలలు గడచిపోయాయి,మరో రెండేళ్లకు అయిన ఆలోచన చేసి చేస్తారా అని ప్రశ్నించారు. మదనపల్లె జిల్లా ఏర్పాటుపైన ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లె జిల్లా అని ప్రగల్భాలు పలకడం ఆపై జిల్లా ఏర్పాటుపైన తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. మదనపల్లె జిల్లా కోసం ఎదురు చూస్తున్న ప్రజల కల కలగానే మిగిలిపోతుందాఅనేఅనుమానం వ్యక్తం చేశారు.రైతాంగం యూరియా కోసం నానాపాట్లు పడుతున్నారని,ఒక్క బస్తా కోసం పడిగాపులు కాయల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపికి మద్దతుగా నిలిచిన రైతాంగానికియూరియాఇవ్వకుండాఅధికారులపై ఒత్తిడి తెసున్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమ యంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అందరికి న్యాయం చేశాడని గుర్తుచేశారు.అరకొర వర్షాలకు అక్క డక్కడా వేరుశనగ పంట సాగు చేసిన రైతాంగం పంట మొలక దశలోనేఎండిపోయినపరిస్థితి,వేరుశనగ రైతాంగానికి అన్నివిధాలా ఆదుకోవడానికి ఇన్ఫ్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె నియోజక వర్గం నుంచిహంద్రీ-నీవా కాలువ ద్వారా నీరుపోతున్నా, చెరువులకునీరు అందించలేని నిస్సహాయ స్థితిలో ఇక్కడ కూటమి నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. మదన పల్లె నియోజకవర్గంలో ప్రదాన నీటి పారుదల వనరులైన బాహుదా ప్రాజెక్టు,సిటిఎంపెద్దచెరువు,చిప్పిలి, గుట్టకిందపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నీటితో నింపితే మదనపల్లె నియోజకవర్గం సస్యశ్యామల మవుతుందని, తాగునీటి సమస్య ఏర్పడదనే ఆలోచన ఇక్కడ పాలకులకు లేదని విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వం అన్నివిధాలా వైఫల్యం చెందిందని,మళ్లిజగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారని వెల్లడించారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు,బండపల్లివెంకటరమణ, చిప్పిలి జగన్నాథరెడ్డి,శీలంరమేష్,అనంతమునిశేఖర్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,కొత్తపల్లెమహేష్‌బాబు,3వవార్డు నూరుల్లా, వేణుగోపాల్,గ్రానైట్‌మహేష్,మజ్జిగకేశవయాదవ్,రామ మూర్తి, శివ,శంకర్‌నాయక్,చలపతి,నాగార్జున ,శ్రీరాము లు, చిన్నికృష్ణ,విశ్వనాథ్,జహీర్,అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# బొప్పాయి రైతు కంట కన్నీరు

▪ రైతుల ఉసురు మీకు తగలకపోదు ▪ రైతు నష్టపోతే మీరు లాభపడతారా ఇది ఎక్కడి న్యాయం



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : మా కష్టాన్ని దోచుకుంటూ మా కంట కన్నీరు పెట్టిస్తూ మీరు సంతోషంగా ఉండాలనుకుంటే భగవంతుడు చూస్తూ ఉండడని మా ఉసురు మీకు తగలక మానదని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొప్పాయి రైతులు కంటనీరు పెట్టుకున్నారు. గురువారం, ఆ ప్రాంత రైతులు మాట్లాడుతూ. ఒక్క టన్ను బొప్పాయి 5000 రూపాయలకు కోస్తూ ఉంటే బొప్పాయి మొలకలిచ్చి వారు మోసం చేస్తుంటే మరోవైపు దళారీలు విషం చిమ్ముతూ రైతులపై అక్కసు వెళ్ళగకుతుంటే నేరుగా సెట్ వచ్చి కొని స్థితి లేకుండా చేసి వ్యాపారస్తులు దళారులు చెప్పిందే శాసనంగా జరుగుతుందన్నారు. బొప్పా యి రైతుల కడుపు కొట్టే విధానాన్ని ఎంచుకొని మీరు కడుపు నింపుకుంటే సరిపోతుందా రైతు కష్టానికి ఏమదుగుతున్నాడు. గిట్టుబాటు ధర కల్పించమని అడిగితే అది తప్ప ఎప్పుడు లేని విధంగా వీరందరూ కలిసి పగ పట్టారన్నారు. దేశానికి రైతు వెన్నుముక్కలాంటివాడని అనడమే తప్ప అమలు చేయకుండా ప్రభుత్వాలు అన్నీ చేస్తున్నామని రైతులను మభ్యపెట్టి ఎరువుల ధరలు పెంచి అన్ని విధాల ఇబ్బందులు ఎదుర్కొంటూ పండించిన పంట గిట్టుబాటు ధర లేకపోతే ఆ రైతు కుటుంబం ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో పంటలపై ఆధారపడి జీవనం సాగించే రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మైకులు పట్టుకుని ఉపన్యాసాలు చెప్పి మేమున్నామని భరోసా చెప్పినట్లే మాటలు చెప్పి రైతును నమ్మబలికి బలి చేస్తున్నారని రైతుల ఆరోపించారు. ఒక్క ఎకరాకు నేల సారాన్ని పట్టి ప్రకృతిని పట్టి 70 వేల నుండి 60 వేల రూపాయల వరకు ఖర్చు ఎకరాకు పెట్టితే మిగిలేది రైతుకు ఏందని కన్నీరు తప్ప ఇంకేముం టుందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మొలకలుఇచ్చినవారికి అప్పు ఎరువుల దుకాణంలో అప్పు కలుపులు తీసే కూలీలకు డబ్బులు ఇచ్చుకోలేక అప్పు చేసి మరి కూలీలు చెల్లించామని మా ఆవేదన ఎవరు అర్థం చేసుకోవడం లేదని వారు వాపోయారు. బతికి నన్ను నాళ్ళు అప్పులు చేసుకుంటూ బ్రతకాల్సిందేనా రైతు సంతోషం ఎవరికి పట్టదా ఇది ఎక్కడి న్యాయమని వారు నిలదీశారు. సాక్షాత్తు ఒక జిల్లా సర్వోన్నత అధికారి వచ్చి తొమ్మిది రూపాయలు పది రూపాయలు ఉంటుందని భరోసా ఇచ్చి వెళ్లిన ఆయన వెళ్లిన మరుసటి రోజు నుండే లెక్కచేయకుండా దళారులు రైతులపై విరుచుకపడ్డారని ఇవన్నీ ఉన్నత స్థాయి అధికారులకు కనపడవా అని ప్రశ్నించారు. ఒక పంట పండాలంటే ఎంత కష్టమో అది రైతుకే తెలుసని ఆ రైతు కష్టాన్ని నమ్ముకుని బ్రతికితే రైతు కడుపు కొట్టి దళారులు వ్యాపారస్తులు బ్రతుకుతున్నారని ఇది ఒక బ్రతుకేనా అనేవారు కన్నీరు పెట్టుకున్నారు. ఇకనైనా ఉన్న కాస్త బొప్పాయి కాయలను గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఉన్నత స్థాయి అధికారులు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని వారు జిల్లా ఉన్నత స్థాయి అధికారులను వేడుకున్నారు.

# మదనపల్లెలో నేడు సితార షాపింగ్ మాల్ బ్రహ్మాండమైన ప్రారంభం

▪ హాజరవుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ప్రముఖ సినీనటి అనసూయ

▪ ప్రజలు తరలిరావాలని యజమానులు పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లి పట్టణం,పటేల్ రోడ్డు,జడ్జి బంగ్లా పక్కన సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరగను న్నది. ఇందుకు సంబంధించి సితార షాపింగ్ మాల్ యజమానులు శివకుమార్, నాగ మల్లికార్జున,ఆనంద్ కుమార్,సాయి కిరణ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్ర మం ఎంతో ఘనంగా జరగనున్నది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి, యాంకర్ అనసూయ భరద్వాజ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాముఖ్య అతిథిలుగా హాజరవుతున్నారు.ఎమ్మెల్యే,సినీనటి అన సూయ, ఇతర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరవుతున్నడంతో ఘన ఏర్పాట్లు చేశారు.సుమారు పది రోజుల పాటు సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం గురించి విస్తృత ప్రచారం నిర్వహించారు.మదనపల్లి పట్టణం,పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా వాహనాలు,ఆటోల ద్వారా ప్రచారం చేశారు.పట్టణ నడిబొడ్డున సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం చేస్తున్నడంతో పోలీస్ శాఖ నుండి అనుమతులు తీసుకున్నారు.సినీనటి అనసూయ వస్తుండడంతో జనసందడిని కట్టడిచేసేందుకుపోలీస్‌బందోబస్తుఏర్పాటుచేయనున్నారు.మదనపల్లి పట్టణానిక్రిప్రముఖవస్త్ర దుకాణాలు,బంగారు షాపులు,వ్యాపార సముదా యాలు వస్తుండడంతో ప్రజలు స్వాగతిస్తున్నారు.ఎంతో ప్రసిద్ధి చెందిన సితార షాపింగ్‌మాల్ మదనపల్లిలో ప్రారంభించినందుకు హర్షం తెలియజేస్తున్నారు.

# ఇషి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కంటి వైద్య శిబిరం

రాబియా అంజూమ్ పుట్టినరోజు వేళ ఆదర్శవంతమైన సేవాకార్యక్రమం - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్ధిక్ హర్షం





**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటూ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ఇషి కంటి ఆసుపత్రి సహకారంతో కలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కంటి వైద్య శిబిరంలో 120 మంది కంటి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఇందులో 30 మంది కంటి ఆపరేషన్లకు కంటి వైద్య నిపుణులు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ తను పుట్టిన ఊరిలో తన కుమార్తె రాబియా అంజూమ్ మొదటి సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని కంటి వైద్య శిబిరానికి సహకరించిన ఇషి కంటి ఆసుపత్రి వైద్య నిపుణు లకు పాఠశాల యజమానానికి ప్రత్యేక ధన్యవా దాలుతెలిపారు.పాఠశాలహెచ్ఎం మీనా నాగలక్ష్మి ను దుశ్శాలువ కప్పి మూమెంటోతో సత్కరిం చారు.భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వ హిస్తామని తెలిపారు. జడ్పీ హైస్కూల్ హెచ్ఎం మీనా నాగలక్ష్మి మాట్లా డుతూ యువత సేవా కార్యక్రమాలు ముందు ఉండాలని తన సొంత ఊరి కోసం ముందడుగులు వేసి వంద మ ందికిపైగా పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయడానికి అడుగులు వేసినటువంటి హెల్పింగ్ మైండ్ సంస్థ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇషి కంటి ఆసుపత్రినిపుణులు వెంకటేష్,చైతన్య,జడ్పి హై స్కూల్ హెచ్. ఏం. సి. మీనా నాగలక్ష్మీ, బి.హే మంత్ కుమార్,డి.రెడ్డి శేఖర్ రెడ్డి,ఎస్.రామకృష్ణ, ఎన్. సుబ్రహ్మణ్యం,బి.రజని కాంత్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు నంద్యాల హరికృష్ణ, మొఖద్దర్, కమ్మల ఆనంద్,సమీర్,అమీన్,నవాజ్ పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి విజయోత్సవ సభ విజయవంతం చేయండి

దాసరిపల్లి జయ కల్పనా రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని టమోటా మార్కెట్ యార్డ్ లో రేపు (శనివారం) జరిగే స్త్రీశక్తి విజయోత్సవ సభకు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మహిళామ తల్లులు తరలిరావాలని తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి కల్పన, జయచంద్రారెడ్డి దంపతులు పిలుపునిచ్చారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఘనవిజయం లో మహిళలు కీలక పాత్ర పోషించారని వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సూపర్ సిక్స్ పథకాలను అమలుపరిచి సూపర్ హిట్ అయినట్లు చెప్పారు. సూపర్ సిక్స్ పథకంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తెచ్చి కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేయడానికి నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ప్రతి మహిళా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మహిళ మూర్తులు హాజరై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసి ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపితో పాటు జనసేన, బిజెపి శ్రేణులు తరలిరావాలని ఓ ప్రకటనలో కోరారు.

# సాంకేతిక రంగంలో జరుగుతున్న మార్పులను విద్యార్థులు గమనించాలి

▪ మిట్స్ యూనివర్సిటీలో ఎం.సి.ఏ,ఎం.బి.ఏ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం ▪ హాజరైన ఐసిటి అకాడమీ రాష్ట్ర అధిపతి డాక్టర్ దినకర్ రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో ఉన్న మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎం.సి.ఏ మరియు ఏం.బి.ఏ విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాంకు హైదరాబాద్‌లోని (ఐసిటి) అకాడమీ రాష్ట్ర అధిపతి డాక్టర్ దినకర్ రెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన యూనివర్సిటీ నందు కొత్తగా చేరిన ఎం.సి.ఏ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కంప్యూటర్ అప్లికేషన్ల రంగంలో విజయవంతమైన కెరీర్‌లను నిర్మించడానికి నిరంతర అభ్యాసం, అనుకూలత పరిశ్రమ-ఆధారిత నైపుణ్యాల ప్రాముఖ్యతను ఆయన తన ప్రసంగంలో చెప్పారు. వృత్తిపరమైన ప్రయాణాన్ని రూపొందిం చడానికి కొత్త సాంకేతికతలను సంస్థ అందించిన వనరులను ఉపయోగించుకోవాల న్నారు.విద్యార్థులు ప్రస్తుతం వున్న టెక్నాలజీ రంగంలో జరుగుతున్న మార్పులను రోజురోజు తెలుసు కోవా లన్నారు. విద్యార్థులు,తాజా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ధోరణులలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, ఇంజనీరింగ్ మరియు నిర్వహణ గ్రాడ్యుయేట్లకు ఆధునిక సాధనాలు, ప్లాట్‌ఫారమ్‌లు అభ్యాసాలకు గురికావడం చాలా అవసరం.ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లుపరిశ్రమ సహకారం ద్వారా విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,క్లౌడ్ కంప్యూటింగ్,డేటా సైన్స్,సైబర్ సెక్యూరిటీ మరియు ఎమర్జింగ్ ఐటీ అప్లికేషన్స్ వంటి రంగాలలో దృష్టి సారించి కెరీర్ డెవలప్మెంటుపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.ప్రస్తుతం ఐటి రంగంలో ఉద్యోగ అవకా శాలు మెరుగుగా ఉన్నాయని, విద్యార్థులు క్యాంపస్ కు వచ్చే కంపెనీలోనే ఉద్యోగం తెచ్చుకోవాలని, బయట ప్రపంచంలో పోటీ చాలా ఉందన్నారు.ఈ కార్యకమంలో ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డలతో అన్నీ మంచి శకునాలే



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : ఆడబిడ్డలతో అన్నీ మంచి శకునాలే అని అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి తెలియజేశారు. గురువారం పుల్లంపేట మండలం పుత్తన వారిపల్లిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను బతికిస్తూ వారిని చదివిస్తే మగవారి కంటే దీటుగా అనేక విజయాలు సాధిస్తారని ఇప్పటికే నిరూపించారని, ఆడబిడ్డ మగ బిడ్డ కంటే ఏమాత్రం తక్కువ కాదని ప్రతి ఒక్కరు గమనించి వారికి అన్ని విషయాలలోనూ సంపూర్ణ సహకారం అందించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ సరళ దేవి మాట్లాడుతూ పీసీపీ అండ్ డిటిని గురించి, బాల్యవివాహాల గురించి, బాలికల నిష్పత్తి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు గుణవతి, జయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీనేలమల్లేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడిగా రెడ్డిమోహన్

– మాజీ ఎం.పి.పి సంతాప సభలో తీర్మానం – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని తవళం పంచాయతీలో వెలసిన నేలమల్లేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులుగా ఇటీవల మరణించిన మాజీ ఎంపీపీ మేషా రామకృష్ణ కుమారుడు రెడ్డిమోహన్ ని స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టీడీపీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం తవళం గ్రామంలో ఏర్పాటు చేసిన మేష రామకృష్ణ సంతాప సభలో రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయంలో ఎదగాలని ప్రతిఒక్కరు కోరుకుంటారని,అయితే రాజకీయాల్లో ముళ్లదారులు ఉంటాయే తప్ప పూలదారులు ఉండవన్నారు. అలాంటి రాజకీయాల్లో ప్రజల దగ్గర పేరు సంపాదించుకొని జవాబుదారిగా ఎదిగిన నేత రామకృష్ణ అని, అలాంటి నాయకుడు అందరికి దూరమవ్వడం చాలా బాధాకరమైన విషయమన్నారు.నేలమల్లేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షుడిగా రామకృష్ణ ఎన్నుకోవాలని కొద్దిరోజుల ముందే ఎంపిక చేసినప్పటికీ, కొన్నికారణాల వల్ల వెల్లడించలేక పోయామన్నారు.ఇంతలో ఆయన అకాల మరణ ంతో ఆ బాధ్యతను ఆయన కుమారుడికి ఇవ్వడం సరైన నిర్ణయంగా భావించి ఏకగ్రీవం చేశామ న్నారు.గత నలభై సంవత్సరాలనుండి రాజకీయా ల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేసిన రామకృష్ణకు తనకు మధ్య ఉన్న స్నేహాన్ని ఆర్.జె. వెంకటేష్ గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,పార్టీ మండల అధ్యక్షులు రమణ,మాజీ జడ్.పి.టి.సి మునిరత్న,సుధాకర్, మాజీ సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి,మోహన్,లక్ష్మన్న మరియు పెద్దఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం సరఫరా కేసులు ఎక్సైజ్ కానిస్టేబుల్ అరెస్ట్

– బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా,సరఫరా,మామూళ్ల వసూళ్లకు పాల్పడిన ములకలచెరువు ఎక్సైజ్ కానిస్టేబుల్ ని బి.కొత్తకోట సీఐ కె.గోపాల్ రెడ్డి బుధవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లెకు చెందిన ఎ. కిరణ్ కుమార్ (33) మద నపల్లె డివిజనులో ఎక్సైజ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో తన విధులను అడ్డుగా పెట్టుకుని కర్ణాటకలోని రాక్ వ్యాలీ నుంచి మద్యాన్ని ఇక్కడికి తరలించేవాడని,పనిచేసే చోటనుంచి ఎవరికి అనుమానం రాకుండా బి.కొత్తకోట మండలం తుమ్మనంగుట్ట గ్రామానికి చెందిన బంధువు రమేష్ తో మద్యాన్ని తరలించి అమ్మకందార్లకు సరఫరా చేసేవాడన్నారు. ఈ వ్యవహారం చాలా కాలంగా గుట్టుగా సాగింది.2023లో బి.కొత్తకోట స్టేషన్ ఎస్.హెచ్ఓగా ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ పనిచేస్తున్న సమయంలో గోళ్లపల్లె గ్రామం చీకుచెట్టుపల్లెలో కర్ణాటక మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో దాడులు నిర్వహించగా అస్సాంకు చెందిన జుల్తార్అలీ,గణపతి,పి.రమేష్ అనే వ్యక్తులు పట్టుబడ్డారు.వీరిని అరెస్ట్ చేసి విచారించారు.ఈ విచారణలో రమేష్ తమకు కర్ణాటక మద్యం సరఫరా చేస్తున్నాడని మిగతా ఇద్దరూ వెల్లడించారు.దీనిపై రమేష్ ను విచారించిన ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ వివరాలను సేకరించారు.తన బంధువైన ఎక్సైజ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కర్ణాటక మద్యం సరఫరా చేస్తు న్నాడని,తాను అమ్మకందార్లకు విక్రయిస్తానని, అలాగే కర్ణాటక మద్యం విక్రయిస్తున్నందుకు మామూళ్లు వసూలు చేస్తున్నట్టు విచారణలో వెల్లడించారు.విక్రయదార్ల నుంచి ఫోన్ ద్వారా సొమ్ము తీసుకుని ఆ సొమ్మును కిరణ్కుమార్కు ఫోన్ ఫే ద్వారా జమ చేస్తున్నట్టు తెలిపారు.ఈ విషయాల ఆధారంగా ముగ్గురు నిందితులను అప్పట్లోనే అరెస్ట్ చేశారు.కిరణకుమార్ విషయంలో జిల్లా ఎస్పీ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడంతోసీఐగోపాల్ రెడ్డి విచారణ చేపట్టి ఆధారాలుసేకరించారు.ఈనేపథ్యంలో కిరణ్ కుమార్ ను అరెస్ట్ చేశామని సీఐ గోపాల్ రెడ్డి తెలిపారు.

## బోయినపల్లిలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు ప్రధాన ఉపాధ్యాయుడు

**రాజంపేట, మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యయురాలుగాభారతి,జిల్లాఉత్తమ ఉపాధ్యాయులుగా జనార్ధన్ ఎంపిక య్యారు. వీరుఇరువురు రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె పి.యం.శ్రీ. ఎస్ జె ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. వారిరువురూ గురువారం గురుపూజోత్సవం సందర్భంగా రాయచోట్ల జరిగే ఒక కార్యక్రమంలోఉత్తమఉపాధ్యాయులుగాప్రశంసపత్రాన్ని సన్మానాన్ని అందుకోన్నారు.వీరిఎంపికపట్లపాఠశాల సహ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.





## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

- రూ.1.30 లక్షల నిధుల గోల్ మాల్
- ఏపీఓతోపాటు ఇద్దరు టీఏలకు షోకాజ్ నోటీసులు
- డ్వామా పీడీ వెంకటరత్నం వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో రూ.1.30 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు.గత ఏడాది ఆగస్టు 18 నుంచి ఈ ఏడాది ఆగస్టు 26 వరకు మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో మొత్తం 1,226 పనులకుగాను రూ.5.69 కోట్ల నిధులను ఖర్చుచేశారు.ఉపాధి హామీ ద్వారా జరిగిన ఈ నిధుల వినియోగంపై ఎస్ఆర్పీ తిరుమలేష్ పర్యవేక్షణలో 12 మంది డీఆర్పీల బృందం గత 10 రోజుల పాటు మండలంలో పూర్తి చేసినపనులను తనిఖీ చేశారు.డ్వామా పీడీ వెంకటరత్నం సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ఆడిట్ అధికారులు నిధుల దుర్వినియోగం వివరాలను వెల్లడించారు.అదేవిధంగా ఆడిట్ సిబ్బంది తనిఖీలో పొంతనలేని రూ.17.93 లక్షల నిధులు దుర్వినియోగంపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఏపీడీని ఆదేశించారు.అంతేగాక విధుల పట్ల అలసత్వం వహించిన ఏపీఓ మంజుల,టెక్నికల్ అసిస్టెంట్లు నారాయణ,మణికంఠలకు షోకాజ్ నోటీ సులు జారీ చేశారు.అలాగే ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు క్రిష్ణకుమార్,నరసింహులును విధుల నుంచి తొలగించామని పీడీ పేర్కొన్నారు.ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ,క్లస్టర్ ఏపీడీ నందకుమార్,ఎంపీడీఓ క్రిష్ణవేణి,ఏపీఓ వెంకటేష్ పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధించింది

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



**నందలూరు మేజర్న్యూస్:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడాలని నిరసన వ్యక్తం చేశారని నెపంతో వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో గురువారం రాజంపేట జిల్లా కోర్టుకు హాజంవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం టిఎన్ఎస్ఎఫ్ నాయకులుపై అనేక అక్రమ కేసులు పెట్టారని జగన్ ప్రభుత్వంలో నిరంకుశ పాలన జరిగిందని ఎదిరించిన ప్రతి ఒక్కరిని ఏదో ఒక తప్పుడు కేసు పెట్టి జైలు పంపించారన్నారు.ఎన్నికేసులు పెట్టినా కూడా భయపడకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసంనారాచంద్రబాబునాయుడునిముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో పని చేసేమన్నారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రశాంతమైన వాతావరణం లోప్రజలునివసిస్తున్నారుతదుపరి వాయిదా అక్టోబర్ 17 తారీకు అని తెలిపారు కోర్టుకు హాజరైన వారు తెలుగు యువత అసెంబ్లీ అధికార ప్రతినిధి సీనేపల్లి హరీష్,టిఎన్ఎస్ఎఫ్నాయకులుసురేష్ బాబు, కరుణాకర్ రాజు హాజరయ్యారు

## అజ్మీర్ షరీఫ్ దర్గాలో డాక్టర్ వేంపల్లి అష్రఫ్ దంపతుల ప్రార్థనలు

– ఖ్వాజా ఘరీబ్ నవాబ్ దర్గా షరీఫ్ నందు చాదర్ సమర్పణ

– దేశం సుభిక్షంగా ఉండాలని డాక్టర్ వేంపల్లి అష్రఫ్,డాక్టర్ వి.దిల్షాద్ ఆకాంక్ష



**కురబలకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోటకు చెం దిన అఖిలభారత గోసంరక్షక్ రాష్ట్ర అధ్యక్షులు,డాక్టర్ వేంపల్లి అష్రఫ్, డాక్టర్ వి.దిల్షాద్ దంపతులు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ (ఖ్వాజా ఘరీబ్ నవాబ్ దర్గా షరీఫ్)లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గురువారం ఈ దంపతులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.దిల్షాద్ సామాజిక సేవల విభాగంలో చురుకుగాపనిచేసినందుకు ఇటీవల ఢిల్లీలో వరల్డ్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ డాక్టరేట్ ప్రదానం చేసింది.ఎంతో ప్రతిష్టాత్మక మైన డాక్టరేట్ పెట్టా అందుకున్నందుకు వేంపల్లి అష్రఫ్ దంపతులు అజ్మీర్ దర్గాలో ప్రార్థనలుచేసిచాదర్సమర్పించారు.భారతదేశంలోని ప్రజలు,రైతులు, కార్మికులు సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతోజీవించాలనిఅల్లాను వేడుకున్నట్లు అష్రఫ్ ,దిల్షాద్వెల్లడించారు.మున్ముందుసమాజసేవలనువిస్తృతం చేస్తామని, ఆపదలో ఉన్నవారికితమవంతుసహాయ,సహకారాలుఅందిస్తామనివారు స్పష్టం చేశారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ బంకాపురి కోటేశ్వరరావుకు నివాళులర్పించిన వైయస్సార్ పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు టౌన్ కృష్ణ నగర్ కు చెందిన బంకాపురి అనిల్ ప్రవీండ్లల తండ్రి గారైన రిటైర్డ్ హెడ్మాస్టర్ బంకాపురి కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి ఆయన భౌతిక కాయానికి ఘన నివాళులర్పిస్తున్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుసిహెచ్ రమేష్ బాబు, ఎంపీటీసీ నూక మహేశ్వర్ రెడ్డి మొదలగువారునివాళులర్పించారు.